ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

# వ్యవసాయ కార్యాచరణ ప్రణాళిక

## 2018-19



శ్రీ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి
వ్యవసాయశాఖ మంత్రి



శ్రీ నారా చంద్రబాబునాయుడు
గౌరవ ముఖ్యమంత్రి









వ్యవసాయశాఖ, ఆంధ్రప్రదేశ్







ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

# వ్యవసాయ కార్యాచరణ ప్రణాళిక

# 2018-19

వ్యవసాయశాఖ

ఆంధ్రప్రదేశ్

# వ్యవసాయ కార్యాచరణ ప్రణాళిక

# 2018-19

## శ్రీ డి.మురళీధర్ రెడ్డి I.A.S.

ప్రత్యేక వ్యవసాయ సంచాలకులు

### ఈ కార్యాచరణ ప్రణాళికలో భాగస్వాములైన అధికారులు

1. **యన్.సిహెచ్. బాలు నాయక్,** ఉప వ్యవసాయ సంచాలకులు (ప్రణాళికా విభాగం)
2. **జి. సురేఖ,** సహాయ వ్యవసాయ సంచాలకులు (పర్యవేక్షణ విశ్లేషణ)
3. **టి. రత్న కుమారి,** సహాయ వ్యవసాయ సంచాలకులు (ప్రణాళికా విభాగం)
4. **వి. భాగ్యనక్షత్రం,** సహాయ వ్యవసాయ సంచాలకులు (ప్రణాళికా విభాగం)
5. **టి. సీత,** వ్యవసాయ అధికారి (ప్రణాళికా విభాగం)
6. **ఆర్. రామారావు,** వ్యవసాయ అధికారి (ప్రణాళికా విభాగం)
7. **ఎస్. రవిశంకర్,** వ్యవసాయ అధికారి (ప్రణాళికా విభాగం)
8. **ప్రసార మాధ్యమ విభాగము**

### ఈ కార్యాచరణ ప్రణాళికలో సహాయం చేసిన అధికారులు

1. **వి. జయకుమార్,** (స్టేట్ కన్సల్టెంట్, ఆర్.కె.వి.వై.-రఫ్తార్)
2. **పి. నారాయణ చౌదరి,** (స్టేట్ కన్సల్టెంట్, యన్.ఎం.యస్.ఎ.)
3. **కె.వి.జి.కె. వర ప్రసాద్,** వ్యవసాయ అధికారి (సమెటి)

అక్షరాల కూర్పు :

ఎ. వెంకటసుబ్బయ్య

కె. ఉమ

**శ్రీ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి,**
వ్యవసాయ, ఉద్యాన, పట్టు పరిశ్రమ మరియు
వ్యవసాయ ప్రాసెసింగ్ శాఖామాత్యులు,
అమరావతి, ఆంధ్రప్రదేశ్,



**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము**

# సందేశం

రైతుల ఆదాయం పెంపొందించడానికి మరియు వారి సంక్షేమం కొరకు అమలు చేయుచున్న వివిధ పథకముల సమగ్ర వివరములు మరియు వ్యవసాయ అభివృద్ధి కొరకు రైతు ముంగిట చేయుచున్న సరిక్రొత్త ఆవిష్కరణల వివరములతో 2018-19 కార్యాచరణ ప్రణాళికను వ్యవసాయ శాఖ రూపొందించబడినదని తెలియజేయడానికి నేనెంతో సంతోషించుచున్నాను.

మన రాష్ట్ర ప్రజానీకానికి వ్యవసాయం ప్రధాన జీవనాధారం. రాష్ట్ర ప్రభుత్వం రైతుల సామాజిక ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచి వారు ఎప్పుడూ సంతోషంగా, ఉల్లాసంగా ఉండాలని ఆకాంక్షిస్తూ వారి అభివృద్ధికి కట్టుబడి ఉంది. కావున, రైతు సంక్షేమం కొరకు సరిక్రొత్త సాంకేతికతను ఉపయోగించడం, సాగు ఖర్చులు తగ్గించి, అధిక దిగుబడి మరియు సుస్థిర ఉత్పాదకతను మరియు 2022 నాటికి రైతుల ఆదాయం రెట్టింపు చేయడంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. 2018-19 సం॥ వ్యవసాయ శాఖ అభివృద్ధికి రూ. 7607.49 కోట్లు కేటాయించింది.

నిర్దేశించుకున్న లక్ష్యాలను నెరవేర్చుట కొరకు వ్యవసాయ శాఖ, భూసార పరీక్షా పత్రాల పంపిణీ, సూక్ష్మపోషకలోప సవరణ, నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల సరఫరా, (పంటల సాగులో నూతన సమాచారాన్ని చేరవేయడం కొరకు) పొలం పిలుస్తోంది, చంద్రన్న రైతు క్షేత్రాల నిర్వహణ, వ్యవసాయ యాంత్రీకరణ, వర్షాధార ప్రాంతాల అభివృద్ధి, ప్రకృతి సేద్యం, కరువు నివారణ, ఋణమాఫీ, వడ్డీలేని ఋణాలు, కౌలు రైతులకు ఋణ సదుపాయం, పంటల బీమా వంటి పథకాలను అమలు చేయుచున్నది. ఈ పథకాల వలన వ్యవసాయరంగ అభివృద్ధికి మార్గం సుగమమైనది.

అంతేకాకుండా, కర్నూలు జిల్లాలో మెగాసీడ్ పార్కు ఏర్పాటు, విశాఖపట్నంలో అగ్రిటెక్ శిఖరాగ్ర సమావేశం నిర్వహణ, బిల్ & మిలిందా గేట్స్ ఫౌండేషన్ ద్వారా డిజిటల్ సాయిల్ మ్యాపింగ్ మరియు విజయవాడలో రైస్ కాన్‌క్లేవ్ నిర్వహణలో వ్యవసాయ శాఖ కృషిని ప్రశంసిస్తున్నాను.

రైతుల సంక్షేమం కొరకు వ్యవసాయాన్ని లాభసాటి చేసే లక్ష్యంతో వ్యవసాయ రంగంలో వృద్ధి సాధించుటకు 2018-19 వ్యూహాత్మక ప్రణాళికను రూపొందించిన వ్యవసాయ మరియు సహకార శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి, వ్యవసాయ శాఖ ప్రత్యేక కమీషనరు మరియు వ్యవసాయ శాఖలో అన్ని స్థాయిల అధికారులను మరొక్కమారు అభినందిస్తున్నాను.

(సోమిరెడ్డి చంద్ర మోహన్ రెడ్డి)

శ్రీ బి. రాజశేఖర్ I.A.S.
ప్రత్యేక ముఖ్యకార్యదర్శి
వ్యవసాయ మరియు సహకార శాఖ,
అమరావతి, ఆంధ్రప్రదేశ్.



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
వ్యవసాయ మరియు సహకార శాఖ

# సందేశం

రాష్ట్ర ఆర్థికాభివృద్ధిలో మరియు రైతాంగం అభివృద్ధిలో వ్యవసాయం కీలక పాత్ర పోషిస్తుంది. వ్యవసాయ రంగంలో వృద్ధిరేటు మరింత పురోగతిని మరియు ప్రేరణను కలుగజేస్తుంది.

2017-18 సం॥లో వ్యవసాయ శాఖ సిబ్బంది అందరి గణనీయమైన సహాకారంతో రెండంకెల వృద్ధి రేటు సాధించడమైనది, కానీ, వ్యవసాయ రంగాన్ని లాభసాటిగా మార్చుటకు సుస్థిరమైన వృత్తిగా చేయుటకు ఇంకా ఎంతో కృషి చేయవలసి ఉంది.

విజన్ 2020 లో భాగంగా, వ్యవసాయ మరియు అనుబంధ రంగాల సమన్వయంతో క్లిష్టమైన ఫలితాలను సాధించుటకు, సుస్థిర అభివృద్ధి కొరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక రంగ మిషన్‌ను ప్రారంభించింది.

వ్యవసాయ రంగంను, వాతావరణ మార్పులను తట్టుకొనే విధంగా, రైతుకు స్నేహ పూర్వకంగా ఉండేటట్లుగా మరియు లాభసాటిగా మార్చుటకు వ్యవసాయ శాఖ వివిధ వినూత్న కార్యక్రమాలైన సూక్ష్మపోషక లోపాలను సవరించుటకు అవసరమైన సూక్ష్మ పోషక ఎరువుల వాడకంను ప్రోత్సహించడం, నిరంతర నిఘా ద్వారా అనధికార విత్తనాలను అరికట్టడం, క్షేత్ర ప్రదర్శనల ద్వారా నూతన సాగు పద్ధతులను అందించడం, వ్యవసాయ యాంత్రీకరణ ప్రోత్సహించి సాగు ఖర్చును తగ్గించడం, సహజ వనరుల నిర్వహణ, కరువు నివారణ, పెట్టుబడి లేని సహజ వ్యవసాయం, ఋణమాఫీ, వడ్డీలేని ఋణాలు, కౌలు రైతులకు ఋణ సదుపాయం, పంటల బీమా మొదలగు పథకాలను అమలు చేయుచున్నది.

పంటల విధానంలో శాస్త్రీయత కొరకు అగ్రిక్రాప్ జోన్ ఎనాలసిస్, బిగ్ డేటా సాయిల్ ఎనాలసిస్, జిల్లాలలో వివిధ పంటలు ఎక్కువ విస్తీర్ణంలో సాగవుతూ, తక్కువ ఉత్పాదకత కలిగిన ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి, సరైన ఎరువుల మోతాదుల్లో వాడకంపై అవగాహన, మార్కెట్ ధరలు మరియు డిమాండ్ ప్రకారం పంటల ప్రణాళిక, మిగులు భూములను సాగులోకి తీసుకురావడం, సమస్యాత్మక భూముల యాజమాన్యం, వర్షాధారం మరియు నీటివసతి గల ప్రాంతాలలో కూడా సమర్థ నీటి యాజమాన్యం వంటి అంశాలను కూడా సూచించడమైనది.

వ్యవసాయ శాఖ శక్తి వంచన లేకుండా కృషి చేసి వ్యూహాత్మకంగా వ్యవహరించి నిర్దేశించిన కార్యక్రమాలను నిర్వహించి 2018-19 సం॥లో ఆశించిన లక్ష్యాలను చేరుకుంటుందని ఆశిస్తున్నాను.

(బి. రాజశేఖర్)

శ్రీ డి.మురళీధర్ రెడ్డి I.A.S.
ప్రత్యేక వ్యవసాయ సంచాలకులు,
గుంటూరు, ఆంధ్రప్రదేశ్.



## ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
## వ్యవసాయశాఖ

# తొలి పలుకులు

రైతాంగం యొక్క సంక్షేమం మరియు శ్రేయస్సు కొరకు వ్యవసాయ శాఖ అమలు చేయుచున్న అన్ని పథకాలు ప్రత్యేక చొరవతో చేపట్టుచున్న కార్యక్రమాల పూర్తి సమాచారాన్ని సమీకరించి 2018-19 సం॥ వార్షిక కార్యాచరణ ప్రణాళికను రూపొందించడమైనది.

వ్యవసాయశాఖ అమలు పరుచుచున్న అన్ని పథకాలతో పాటు బాహ్య సహాయక ప్రాజెక్టులు (APDMP, APII&ATP, APILIP), వ్యవసాయ విశ్వవిద్యాలయం మరియు ఇతర పరిశోధన సంస్థల ఫలితాలను సమన్వయ పరచి MPEOలు, AEOలు, MAOలు, ADAలు విస్తృతంగా చర్చించి శాస్త్రీయ దృక్పదంతో గ్రామస్థాయి ప్రణాళికలు, మండల స్థాయి ప్రణాళికలు మరియు జిల్లాస్థాయి ప్రణాళికల కూర్పు ఫలితమే ఈ వార్షిక వ్యవసాయ ప్రణాళిక.

వ్యవసాయ శాఖ అమలు చేయుచున్న వివిధ పథకాల ఉద్దేశ్యాలు, లక్ష్యాలు, మార్గదర్శకాలు, నిధుల నిష్పత్తి, బడ్జెట్ కేటాయింపులతో పాటు నాణ్యమైన వ్యవసాయ ఉపకరణాలు, అధిక దిగుబడినిచ్చు రకాలు అందచేయుటకు నిర్వహిస్తున్న కార్యక్రమాలు వార్షిక కార్యాచరణ ప్రణాళికలో పొందుపరచడమైనది.

ప్రభుత్వ లక్ష్యాలు మరియు ఆశయాలకు అనుగుణంగా రైతుల ఆదాయం పెంపొందించి తదనుగుణంగా వారి సాంఘిక, ఆర్థిక స్థితి మెరుగుపరచుటకు వ్యవసాయశాఖ నిరంతరంగా వ్యూహాలను మెరుగుపరచుకొని పంటల ఉత్పత్తి, ఉత్పాదకత పెంపు ద్వారా స్థూల విలువ జోడింపు అభివృద్ధి పరచి జాతీయ స్థాయిలో రాష్ట్రాన్ని మొదటి మూడు స్థానాలలో ఉంచుటకు వ్యవసాయ శాఖ మార్గాలను ఎన్నుకుంటున్నది.

అంతేకాకుండా, భూసారం పెంపుదల, సూక్ష్మపోషక లోపాల సవరణ, అనధికార విత్తన రకాలపై నిరంతర నిఘా, విస్తృత వ్యవసాయ యాంత్రీకరణ ద్వారా ఉత్పత్తి ఖర్చు తగ్గించడం, రైతులకు గిట్టుబాటు ధర పరిస్థితులను కల్పించుటకు మార్కెట్ జోక్యం, సరైన పంటల విస్తీర్ణం మరియు కౌలు రైతులకు ఋణ సదుపాయం వంటి అంశాలపై వ్యవసాయ శాఖ ప్రత్యేక దృష్టి సారించింది.

రైతాంగ అంచనాలకు అనుగుణంగా వ్యవసాయ శాఖ సిబ్బంది శక్తివంచన లేకుండా కృషి చేసి నిర్దేశించబడిన లక్ష్యాలను సాధించి మిగిలిన శాఖల కంటే ముందంజలో ఉంటారని నేను భావిస్తున్నాను.

(డి. మురళీధర్ రెడ్డి)

# :: విషయసూచిక ::


| క్ర.సం. | వివరము | పేజీ నెంబరు |
|---|---|---|
| 1. | **ఉపోద్ఘాతం** | 1-10 |
| | ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయ రంగ అభివృద్ధి | 3 |
| | వ్యవసాయ శాఖ గురించి | 4 |
| | వర్షపాతం (2017-18) | 6 |
| | నీటిపారుదల | 6-8 |
| | భూమి వినియోగం | 8 |
| | భూ కమతాలు మరియు పంటల సరళి | 10 |
| 2. | **2016-17 మరియు 2017-18 సం॥లలో పంటల దిగుబడి పరిశీలన** | 11-15 |
| | **2018-19 సం॥లో ప్రతి పంటకు నిర్ణయించిన భూ విస్తీర్ణం, ఉత్పాదకత, ఉత్పత్తి లక్ష్యాలు** | 16 |
| 3. | **భూసార స్థిరీకరణ నిర్వహణ** | 17-28 |
| | భూసార పరిరక్షణ పథకం (సాయిల్ హెల్త్ కార్డు స్కీమ్) | 19 |
| | సాయిల్ హెల్త్ కార్డుల పంపిణీ | 20 |
| | భూసార యాజమాన్య పథకం | 21 |
| | సమగ్ర పోషక యాజమాన్య పథకం | 21 |
| 4. | **విత్తనాలు** | 29-56 |
| | విత్తన పంపిణీ పథకం | 31-46 |
| | గ్రామీణ విత్తన పథకం | 47-49 |
| | రాష్ట్రంలోని విత్తనోత్పత్తి క్షేత్రాలు | 50-53 |
| | విత్తన నియంత్రణ విభాగం | 54-56 |
| 5. | **ఎరువులు** | 57-70 |
| 6. | **పెట్టుబడి లేని ప్రకృతి వ్యవసాయం** | 71-76 |
| 7. | **సస్యరక్షణ** | 77-82 |
| | సామూహిక ఎలుకల నియంత్రణ కార్యక్రమం | 79 |
| | క్రిమి సంహారక మందుల పరీక్ష ప్రయోగశాలల అభివృద్ధి | 81 |

## :: విషయసూచిక ::


| క్ర.సం. | వివరము | పేజీ నెంబరు |
|---|---|---|
| 8. | వ్యవసాయ క్షేత్ర యాంత్రీకరణ మరియు పంటకోత పరికరాలు | 83-92 |
| 9. | చంద్రన్న రైతు క్షేత్రాలు | 93-100 |
| 10. | పొలంబడి | 101-106 |
| 11. | విస్తరణా సామర్థ్యం పెంపు | 107-118 |
| | పొలం పిలుస్తోంది | 109 |
| | రైతులు, రైతు మహిళలు మరియు రైతుమిత్ర గ్రూపులకు శిక్షణా కార్యక్రమం | 111 |
| | బహుళార్ధ సాధక విస్తరణాధికారులు | 115 |
| 12. | ప్రసార మాధ్యమ విభాగం | 119-124 |
| 13. | సమాచార మరియు ప్రసార సాంకేతికత | 125-134 |
| 14. | వ్యవసాయ ఋణాలు | 135-142 |
| 15. | పంటల బీమా | 143-152 |
| 16. | ప్రకృతి వైపరీత్యాలు | 153-160 |
| 17. | రాష్ట్రీయ కృషి వికాస్ యోజన- రఫ్తార్ | 161-166 |
| 18. | జాతీయ ఆహార భద్రతా మిషన్ (NFSM) | 167-180 |
| 19. | జాతీయ ఆహార భద్రతా మిషన్-నూనెగింజలు | 181-190 |
| 20. | సుస్థిర వ్యవసాయంపై జాతీయ మిషన్ (NMSA) | 191-204 |
| | వర్షాధార ప్రాంత అభివృద్ధి (RAD) | 193-197 |
| | ప్రధాన మంత్రి కృషి సించాయి యోజన (PMKSY) | 198-203 |
| | భూమి మరియు నీటి పరిరక్షణ (SWC) | 204 |
| 21. | వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ATMA) | 205-212 |
| 22. | ప్రాథమిక రంగ మిషన్ | 213-216 |
| 23. | రైతు సాధికార సంస్థ | 217-220 |
| 24. | రాష్ట్ర వ్యవసాయ యాజమాన్య మరియు విస్తరణ శిక్షణా సంస్థ (SAMETI) | 221-226 |
| 25. | ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ కులాల -షెడ్యూల్డ్ తెగల ఉప ప్రణాళిక | 227-230 |
| 26. | ఆంధ్రప్రదేశ్ కరువు సంసిద్ధత పథకం (APDMP) | 231-234 |
| 27. | **2018-19 సంవత్సరానికి వ్యవసాయ బడ్జెట్ అంచనాలు** | 235 |


❖ ❖ ❖

# ఉపోద్ఘాతం

# వ్యవసాయ కార్యాచరణ ప్రణాళిక - 2018-19

## ఉపోద్ఘాతం

### ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయ రంగ అభివృద్ధి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము **"భారతదేశపు అన్నపూర్ణ"గా ఖ్యాతి గాంచింది.** ఆంధ్రప్రదేశ్ ప్రజల జీవితంలో వ్యవసాయం ముఖ్యపాత్ర పోషిస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లో 62% ప్రజలు గ్రామాల్లో నివసిస్తూ, వ్యవసాయం, తత్సంబంధిత రంగాలపై ఆధారపడివున్నారు. రాష్ట్ర స్థూల ఉత్పత్తిలో వ్యవసాయ రంగం వాటా 30% గా ఉంటూ, రాష్ట్ర మరియు దేశ ఆర్థికస్థితికి మరియు ఆహార సంరక్షణకు వ్యవసాయం ముఖ్యపాత్ర వహిస్తుంది. నీటికొరత, తగ్గుచున్న నేల మరియు ఇతర ప్రకృతి వనరులు, రైతులకు లభించు సరాసరి పొలము, నీటివనరుల తగ్గుదల మొదలగు ముఖ్యమైన సవాళ్ళను ఎదుర్కొంటూ రాష్ట్రంలో వర్షాధారిత వ్యవసాయం, సముద్రతీర ప్రాంతాల్లో వ్యవసాయంపై ప్రకృతి వైపరీత్యాలను సమర్థవంతంగా అధిరోహిస్తూ ముందుకు పోవుచున్నాం.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని 13 జిల్లాల్లో వ్యవసాయ తత్సంబంధిత రంగాలకు ఎక్కువ అనుకూలము కలదు. ఆంధ్రప్రదేశ్ నందు వ్యవసాయ శీతోష్ణస్థితి మండలాలు 6 గలవు. అలాగే సంవత్సరం పొడవునా వేర్వేరు పంటలు పండించుటకు 5 రకాల నేలలు కలవు.

వ్యవసాయానికి, రైతుల సంక్షేమానికి ప్రభుత్వం ఎక్కువ ప్రాముఖ్యతను ఇస్తున్నది. చాలా కాలం నుండి రైతులు ఎదుర్కొంటున్న అవరోధాలు, సమస్యలను ఒక ప్రణాళికా బద్ధంగా పరిష్కరించుకుంటూ రాష్ట్రంలో వ్యవసాయం, పరిశోధనా సంస్థల సహకారంచే ఉత్పత్తిదాయకంగా, లాభదాయకంగా, స్థిరంగా, వివిధ శీతోష్ణస్థితులను తట్టుకొనే విధంగా ప్రయత్నం జరుగుతోంది.

స్వాతంత్ర్యానంతరం 75 సం॥ల నాటికి అనగా2022 సంవత్సరానికి భారతదేశంలో వ్యవసాయం, అనుబంధ రంగాలలో ఆదర్శవంతమైన మూడు రాష్ట్రాలలో ఒకటిగా ఆంధ్రప్రదేశ్‌ను రూపొందించుటకు ముందస్తు ప్రణాళికలు విజన్-2022 లో రచించబడి వాటిని అమలుపరుస్తున్నాం.

### రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అన్ని మిషన్‌లలో ప్రాథమిక రంగ మిషన్ ముఖ్యమైనది, దాని లక్ష్యములు

అ) ప్రాథమిక రంగం యొక్క ఉత్పాదకతనుపెంచుట.

ఆ) నీటిని నిల్వచేయుట, బిందుసేద్యముల ద్వారా కరువు ప్రభావాన్ని తగ్గించుట.

ఇ) పంట సాంద్రతను పెంచుట

ఈ) కరువు రక్షిత పరమైన వాతావరణానుకూలిత పంటల సరళిని రైతులలో ప్రోత్సహించుట.

ఉ) పంటకోతల అనంతరం వృధాను తగ్గించే పద్ధతులను అవలంబించుట.

ఊ) ఎన్నుకొన్న పంటల విశ్లేషణకు, విలువను పెంచుటకు, వితరణకు (Processing) తగిన ఏర్పాటు చేయుట.

ఋ) రైతుల నికర ఆదాయము రెట్టింపు చేయుట.

2017-18 సం॥లో 3వ ముందస్తు అంచనా ప్రకారం వ్యవసాయ రంగంలో జివిఎ (GVA) రూ.30,901 కోట్లు. 2018-19 సంవత్సరానికి జివిఎ (GVA) రూ. 36,740 కోట్లు, 16.55 శాతం వృద్ధి రేటు సాధించుటకు నిర్దిష్టమైన ప్రణాళికను రూపొందించాం.

వ్యవసాయ, అనుబంధ అంశాలకై గుర్తించబడిన 23 అభివృద్ధి సూచికలలో 9 పంటలు ఎన్నుకోబడ్డాయి. అవి వరి, మొక్కజొన్న, మినుములు, పెసలు, సెనగలు, వేరుసెనగ, ప్రత్తి, చెఱకు మరియు పొగాకు.

## వ్యవసాయ శాఖ గురించి

రైతు జీవితంలో ఆర్థికంగా లాభదాయకమైన పంటల ఉత్పత్తి ముఖ్యమైనది. రైతు తన జీవనోపాధికేకాక వేగంగా అభివృద్ధి చెందుతున్న జనాభా మనుగడకు కూడా తన శక్తినంతనూ ఉపయోగించును. అందువల్ల రైతు యొక్క సంక్షేమానికి పాటుపడుటయే ప్రభుత్వం యొక్క విద్యుక్త ధర్మము. రైతు సమాజ సమన్వయానికై ప్రభుత్వం తన ముఖ్యాంగమైన వ్యవసాయశాఖను స్థాపించింది.

ఖరీఫ్ పంటలైన వరి, మొక్కజొన్న, జొన్న, సజ్జలు, రాగులు మొదలగు చిరుధాన్యాలను ఈ రాష్ట్రంలో పండిస్తున్నారు. వీటిలో ఎక్కువ పోషకాలుండటంవల్ల ఎక్కువమంది ప్రజలు వీటిని ఆహారంగా తీసుకుంటున్నారు. వీటితో పాటుగా అపరాల పంటలైన కంది, మినుము, పెసర మొదలగు పంటలను కూడా ఎక్కువ విస్తీర్ణంలో సాగుచేస్తున్నారు.

## ఈ లక్ష్యాన్ని ఫలవంతం చేయుటకై వ్యవసాయశాఖ క్రింది పద్ధతులను అవలంబించుచున్నది

- సాయిల్ హెల్త్ కార్డులను పంపిణీ చేసి భూసార పరీక్ష ఆధారంగా ఎరువులను నిర్ణయించుట,
- నాణ్యమైన విత్తనాలను బయోమెట్రిక్ విధానం ద్వారా పారదర్శకంగా పంపిణీ చేయుట.
- సి.యం.యస్.యస్ ద్వారా రైతులు విత్తనా భివృద్ధిలో స్వయంసమృద్ధిని సాధించుట.
- సమగ్ర పోషక యాజమాన్యం (INM), సమగ్ర చీడ పీడల యాజమాన్యం (IPM), నాణ్యమైన నీటిపారుదల వ్యవస్థ మొదలగువాటి ద్వారా సమగ్ర పంటల యాజమాన్యం (ICM).
- అంతర్జాతీయ మార్కెట్ అవసరాలకు అనుగుణంగా సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించుట.
- భూసార పరీక్షా ఫలితాలను అనుసరించి జింక్, ఇనుము, బోరాన్, మెగ్నీషియం వంటి సూక్ష్మ పోషకాలను100 శాతం రాయితీపై రైతులకు అందించుట.
- ఉత్పాదకతను పెంచుటకై సమస్యాత్మకమైన నేలలను పునరుద్ధరించుట.
- వ్యవసాయ భూముల అభివృద్ధికి, పర్యావరణ పరిరక్షణకై వాటర్‌షెడ్ పద్ధతిద్వారా సహజవనరుల నిర్వహణ.
- కరువు కాటకములు, వరదలు, తుఫానులు మొదలగు ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కొనుట.

  ఫలవంతమైన వ్యవసాయ కార్యక్రమాలకై క్షేత్రస్థాయిలో యంత్రముల వాడుట.
- వ్యవసాయం, అనుబంధ రంగాల కార్యక్రమాలలో సాంకేతిక, ఆర్థిక లాభములకై రైతు సంఘాలను (రైతు-మిత్ర గ్రూప్స్) ఏర్పరచుట.

- ★ రైతుకు వ్యవసాయ ఋణ సదుపాయం అందించుట, ముఖ్యంగా కౌలు రైతులకు ఋణ సౌకర్యము వృద్ధిచేయు చర్యలు చేపట్టుట.
- ★ రైతుకు పంటల బీమా ద్వారా ఆదాయ ధీమా కల్పించుట.
- ★ ఫలవంతమైన శిక్షణా కార్యక్రమాలకై శిక్షణా అధికారులను నియమించుట.
- ★ ఆధునిక వ్యవసాయ పద్ధతులయందు రైతుకు తర్ఫీదునిచ్చుట.
- ★ సాంకేతిక నైపుణ్యమును సాధించుటకై వ్యవసాయశాఖలోని సిబ్బందికి తగిన శిక్షణను ఇచ్చుట.
- ★ ఇంటర్నెట్ సర్వీసులు మరియు అగ్రిస్‌నెట్ ద్వారా రైతులకు పంట ఉత్పత్తులు, సాధనాల పంపిణీ, క్రయవిక్రయాలు అను విషయాలలో ఎప్పటికప్పుడు సమాచారాన్ని అందించుట.

## వనరులు

వ్యవసాయశాఖలో పటిష్టమైన మానవ వనరులు గలవు. ఇందు క్షేత్రస్థాయిలోనే గాక పర్యవేక్షణ అధికారులు కూడా కలిపి 5,800 మంది కలరు. వీరికి వేర్వేరు సమయములందు శిక్షణా కార్యక్రమాలు, వర్క్‌షాపులు, చర్చలు మొదలగు వాటిద్వారా నూతన సాంకేతిక పరిజ్ఞానములో శిక్షణ ఇవ్వబడును. ఇంతేకాక రైతుల శిక్షణా కేంద్రాలు, ప్రయోగశాలలు, రైతుల క్షేత్ర పాఠశాలలు మొదలగు వాటిద్వారా రైతులకు అవసరమైన విజ్ఞానాన్ని అందించుచూ, వ్యవసాయంలో సత్ఫలితములు సాధించుటకు కృషి చేయబడుచున్నది. వీరికి సాంకేతిక సహాయమును అందించుటకై 4,354 బహుళార్ధ సాధక విస్తరణ అధికారులను కూడా నియమించటం జరిగింది.

## వ్యవసాయ సంబంధిత శాఖలు / సంస్థలు

రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం, జాతీయ, అంతర్జాతీయ పరిశోధనా సంస్థలు వ్యవసాయ శాఖకు నూతన విజ్ఞానమును అందించుచున్నవి. ఇంతేకాక APSSDC, APSAIDC, AP MARKFED, AP OIL FED, మొదలగు సంస్థల సహకారం కూడా తీసుకుంటున్నది. ఉద్యానశాఖ, పట్టుపరిశ్రమ, మత్స్యశాఖ, పశుసంవర్ధకశాఖ, నీటిపారుదల, అడవులు మరియు శక్తి వనరులు శాఖలలో కూడా ఈ వ్యవసాయ శాఖ కార్యక్రమములను సమన్వయ పరచి రైతుల నికరాదాయమును పెంచుటకు తగినన్ని చర్యలు ప్రణాళికలో పొందుపరచాం.

## వర్షపాతం (2017-18)

ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయం ఋతుపవనాలపై ఆధారపడి ఉంది. ఖరీఫ్ నందు రైతాంగం ప్రధానంగా నైరుతి ఋతుపవనాలపై ఆధారపడి పంటలు సాగు చేస్తారు. ఈ సంవత్సరం రాష్ట్ర వ్యాప్తంగా నైరుతి ఋతుపవనాల సమయంలో సాధారణ వర్షపాతం (జూన్ నుండి సెప్టెంబరు) నమోదు అయింది. ఈశాన్య ఋతుపవనాల (అక్టోబర్ నుండి డిసెంబర్) సమయంలో 40 శాతం తక్కువగా మరియు అదేవిధంగా శీతాకాలంనందు కూడ సాధారణం కంటే 91 శాతం తక్కువగా, వేసవికాలంలో సాధారణం కంటే 18 శాతం తక్కువగా వర్షపాతం నమోదైనది.

### ఆంధ్రప్రదేశ్‌లో 2017-18వ సంవత్సరంలో నమోదైన వర్షపాత వివరాలు

| క్ర.సంఖ్య | ఋతువు | వర్షపాతం 2017-18 (మి.మీటర్లలో) | | |
|---|---|---|---|---|
| | | సాధారణం | వాస్తవం | % వ్యత్యాసం |
| 1 | నైఋతి ఋతు పవనాలు (జూన్- సెప్టెంబర్) | 556 | 567.1 | 2 |
| 2 | ఈశాన్య ఋతు పవనాలు (అక్టోబర్- డిసెంబర్) | 296 | 177.5 | -40 |
| 3 | శీతా కాలము (జనవరి-ఫిబ్రవరి) | 15.8 | 1.4 | -91 |
| 4 | వేసవి కాలము (మార్చి- మే) | 98.4 | 80.9 | -18 |
| | మొత్తం | 966.2 | 826.9 | -14.4 |

## నీటి పారుదల

వివిధ నీటి వనరుల ద్వారా స్థూల నీటిపారుదల విస్తీర్ణం 35.82 లక్షల హెక్టార్లు కాగా, వాస్తవంగా నికర నీటిపారుదల విస్తీర్ణం 27.19 లక్షల హెక్టార్లు. నీటి పారుదల సాంద్రత 1.32

*(విస్తీర్ణం లక్షల హెక్టార్లలో)*

| క్ర.సం. | వనరులు | మొత్తం నీటిపారుదల విస్తీర్ణం | వాస్తవంగా నీటిపారుదల విస్తీర్ణం | నీటిపారుదల సాంద్రత |
|---|---|---|---|---|
| 1. | చెఱువులు | 2.51 | 2.36 | 1.06 |
| 2. | కాలువలు | 16.01 | 12.25 | 1.31 |
| 3. | భూగర్భజలం | 16.16 | 11.62 | 1.39 |
| 4. | ఇతర వనరులు | 1.14 | 0. 96 | 1.19 |
| | మొత్తం | 35.82 | 27.19 | 1.32 |

ఆంధ్రప్రదేశ్‌లో నీటి వసతి క్రింద ముఖ్యంగా బావులు, గొట్టపుబావులు మరియు కాలువల ద్వారా పంటల సాగు చేయబడుచున్నది.




## పంటల వారిగా నీటి పారుదల విస్తీర్ణం

ఆంధ్రప్రదేశ్‌లో నీటి పారుదల ద్వారా ముఖ్యమైన పంటల సాగు విస్తీర్ణం క్రింది పట్టికలో తెలుపబడింది.

(విస్తీర్ణం లక్షల హెక్టార్లలో)

| క్ర.సం. | పంట | పంట విస్తీర్ణము | నీటిపారుదల విస్తీర్ణం | శాతం |
|---|---|---|---|---|
| 1. | వరి | 21.05 | 20.35 | 96.67 |
| 2. | మొక్కజొన్న | 2.50 | 1.85 | 74.00 |
| 3. | వేరుసెనగ | 10.13 | 1.26 | 12.43 |
| 4. | ప్రత్తి | 4.72 | 1.00 | 21.18 |
| 5. | ఇతర పంటలు | 3578 | 6.33 | 17.69 |
| **మొత్తం విస్తీర్ణం** | | **74.18** | **35.82** | **48.29** |

అర్థ గణాంకశాఖ వారి (2016-17) లెక్కల ప్రకారం

నీటి పారుదల విస్తీర్ణం ఎక్కువశాతం బావులు మరియు బోరు బావుల ద్వారా సాగు చేయబడుచున్నవి. రాష్ట్రంలో 15.09 లక్షల బావులు మరియు బోరు బావులు విద్యుదీకరణ కాబడినవి. ఈ కనెక్షన్‌ల లోడు 75.35 లక్షల కిలో వాట్స్. జిల్లాల వారిగా విద్యుదీకరణ చేయబడిన వ్యవసాయ బోర్లు మరియు బావుల వివరాలు క్రింది పట్టికలో తెలుపబడినవి.

| క్ర.సం | జిల్లా | తక్కువ ఉద్రిక్తత గల కనెక్షన్లు | |
|---|---|---|---|
| | | వ్యవసాయం | |
| | | సర్వీసుల సంఖ్య | కనెక్షన్‌ల లోడ్ (కిలో వాట్) |
| 1 | శ్రీకాకుళం | 29927 | 88048 |
| 2 | విజయనగరం | 38531 | 118046 |
| 3 | విశాఖపట్నం | 38006 | 113520 |
| 4 | తూర్పుగోదావరి | 47905 | 350864 |
| 5 | పశ్చిమ గోదావరి | 91444 | 938136 |
| 6 | కృష్ణా | 92484 | 483805 |
| 7 | గుంటూరు | 88090 | 375155 |
| 8 | ప్రకాశం | 140990 | 612195 |
| 9 | ఎస్.పి.ఎస్.ఆర్.నెల్లూరు | 158778 | 703078 |
| 10 | చిత్తూరు | 296106 | 1464449 |
| 11 | వై.ఎస్.ఆర్.కడప | 142428 | 812855 |
| 12 | అనంతపురము | 214257 | 890987 |
| 13 | కర్నూలు | 130549 | 584554 |
| | ఆంధ్రప్రదేశ్ | 1509495 | 7535692 |

## భూమి వినియోగం

మొత్తం సాగు విస్తీర్ణంలో, 59.38 లక్షల హెక్టార్లలో వివిధ రకాల పంటలు సాగు చేయబడుచున్నవి మరియు 1.39 లక్షల హెక్టార్లలో చేపల చెఱువులు సాగు చేయబడుచున్నవి. (2016-17 గణాంకాల ప్రకారం) మన రాష్ట్రంలో భూమి వినియోగం వివరాలు క్రింద తెలుపబడినవి.

| క్ర.సం. | రకం | విస్తీర్ణం (లక్షల హెక్టార్లలో) | మొత్తం భౌగోళిక విస్తీర్ణం (%) |
|---|---|---|---|
| 1. | భౌగోళిక విస్తీర్ణం | 162.97 | 100.00 |
| 2. | అడవులు | 36.88 | 22.6 |
| 3. | పోరంబోకు మరియు బంజరు భూములు | 13.46 | 8.3 |
| 4. | వ్యవసాయేతర భూములు | 20.48 | 12.6 |
| 5. | సాగులో వృధా | 4.14 | 2.5 |
| 6. | గడ్డి భూములు మరియు పచ్చిక బయళ్ళకు ఉపయోగించిన భూములు | 2.11 | 1.3 |
| 7. | సాగు చేయబడని నేలలలో పెరిగిన వృక్షాలు, తీగలు | 1.57 | 0.9 |
| 8. | ఇతర బీడు భూములు | 8.60 | 5.3 |
| 9. | ప్రస్తుత బీడు భూములు | 14.96 | 9.2 |
| 10. | మొత్తం సాగు చేసిన నేల(చేపల, రొయ్యలకుంటలతో కలిపి) | 60.77 | 37.3 |

## పంటల సాంద్రత :

పంటల సాంద్రత అనగా గరిష్ఠ సాగుబడి విస్తీర్ణం మరియు నికర సాగుబడి విస్తీర్ణం యొక్క నిష్పత్తి. ఇది ఋతుపవనాలపై మరియు వ్యవసాయమునకు కావలసిన నీటి లభ్యతపై ఆధారపడి ఉండును.



## భూ కమతాలు

వ్యవసాయోత్పత్తి చాలా వరకు సాగుచేయు విస్తీర్ణంపై ఆధారపడి ఉంటుంది. 2010-11 సంవత్సర జనాభా లెక్కల ప్రకారం రాష్ట్రంలో సగటు సాగుచేయు నేల విస్తీర్ణం 1.06 హెక్టార్లు. క్రమక్రమంగా జనాభా పెరుగుదల కారణంగా భూ కమతాలు విభజనకు గురై సగటు సాగు విస్తీర్ణం తగ్గుచున్నది. గ్రామ జనాభాలో 65 శాతం వ్యవసాయంపైనే ఆధారపడి జీవిస్తున్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో 76.21 లక్షల భూ కమతాలలో 80.96 లక్షల హెక్టార్ల విస్తీర్ణంలో పంటలు సాగు చేయబడుచున్నవి. భూ కమతాల సంఖ్య దానికి సంబంధించిన భూ విస్తీర్ణం క్రింది పట్టికలో తెలుపబడినది.

| క్ర.స. | వర్గం | భూ కమతాల సంఖ్య | సాగుచేయబడిన భూ వైశాల్యం (హె.లలో) | భూ కమతాల సంఖ్య శాతం | సాగుచేయబడిన భూవైశాల్యం శాతం |
|---|---|---|---|---|---|
| 1. | సన్నకారు | 4983611 | 2160351 | 65.39 | 26.68 |
| 2. | చిన్నకారు | 1591012 | 2250593 | 20.88 | 27.80 |
| 3. | మధ్యస్థము | 1026617 | 3381819 | 13.47 | 41.76 |
| 4. | పెద్ద | 19878 | 303674 | 0.26 | 3.76 |
| | **మొత్తము** | **7621118** | **8096437** | **100.00** | **100.00** |

సన్నకారు రైతుల సంఖ్య 65.39 శాతం కాగా, వారు సాగుబడి చేసిన నేల విస్తీర్ణం 26.68 శాతం. చిన్నకారు రైతుల సంఖ్య 20.88 శాతం, వారు సాగుబడి చేయు నేల విస్తీర్ణం 27.80 శాతం. మధ్యస్థ రైతులు మరియు పెద్ద రైతుల సంఖ్య 13.73 శాతం, వారు సాగుబడి చేయు నేల విస్తీర్ణం 45.52 శాతం.

## పంటల సరళి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఖరీఫ్, రబీ కాలాల్లో మొత్తం 28 రకాల పంటలు 59.63 లక్షల హెక్టార్ల విస్తీర్ణంలో సాగు చేయబడుచున్నవి. వీటిలో ముఖ్యమైన పంటలు - వరి (22.08 లక్షల హెక్టార్లు), మొక్కజొన్న (3.27 లక్షల హెక్టార్లు), పప్పుధాన్యాలు (13.69 లక్షల హెక్టార్లు), వేరుసెనగ (7.33 లక్షల హెక్టార్లు), ప్రత్తి (6.46 లక్షల హెక్టార్లు), మిరప (1.20 లక్షల హెక్టార్లు), పొగాకు (0.82 లక్షల హెక్టార్లు), చెఱకు (0.99 లక్షల హెక్టార్లు) మొ॥నవి. 2017 సంవత్సరంలో మొత్తం విస్తీర్ణంలో 61 శాతం ఖరీఫ్ పంటలు, మిగిలిన 39 శాతం రబీపంటలు సాగు చేయబడినవి.

## ఉత్పత్తి లక్ష్యాలు

2018-19 సంవత్సరానికి ఆహారధాన్యాల ఉత్పత్తి లక్ష్యం 186.41 లక్షల మెట్రిక్ టన్నులు. ఇది గత సంవత్సరంతో పోలిస్తే 16 శాతం పెరుగుదల అధికం. ఈ పెరుగుదల పంటలవారిగా చూస్తే వరిలో 14 శాతం, మొక్కజొన్నలో 15 శాతం, అపరాలలో 33 శాతం మరియు నూనెగింజలలో 30 శాతం పెరుగుదల నమోదైనది.